# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 1 మే 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08






## ప్రజా సంక్షేమం కోసం కేంద్రంలో

# కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం

### రోడ్ షోలో ఉప ముఖ్యమంత్రి భట్టి , మంత్రి పొంగులేటి

**పాలేరు ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** కూసుమంచి మండలం ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క , రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కూసుమంచి లో నిర్వహించిన రోడ్ షో లో ప్రసంగించారు. మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీని, ఆ పార్టీ తో అంటకాగుతున్న బీ ఆర్ ఎస్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఆరు గ్యారంటీ లలో ఐదు అమలవుతున్నాయని, ఎవరికీ ఇబ్బంది రానీయమని అన్నారు.


ప్రతి పేద రైతుకి రైతుబంధుని వారి అకౌంట్లో పడేలా చేసింది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలని పక్కాగా నెరవేరుస్తున్నామని, కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఆచరణలో చూపుతామన్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ అంతా నిర్వీర్యం చేసి. ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడాడుతున్నాడు అని విమర్శించారు.

రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ.ఖమ్మం అంటేనే కాంగ్రెస్ జిల్లా అని అన్నారు. బీ ఆర్ఎస్, బీజేపీ లకు బుద్ధి చెప్పేలా మన ఫలితం ఉండాలని కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ, అందరికీ అందుబాటులో ఉండి పాలన సాగిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేనీ స్వర్ణకుమారీ తదితరులు పాల్గొన్నారు.

## మండే ఎండలకు పశుపక్షాదులు ఆగం మాగం..!

- అడుగంటుతున్న భూగర్భ జలాలు.. అల్లాడుతున్న జంతువులు పక్షులు
- గతంలో నిర్మించిన నీటి తొట్లు ఏమైపోయే నో...?
- ఎన్నికల రంది తప్ప పట్టించుకునేది పట్టించుకునే నాధుడే కరువాయనే..?
- నీటి సౌకర్యం కల్పిస్తే కూడా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారుతుందా...?
- అల్లాడుతున్న మూగజీవాలు..? పట్టించుకోని అధికార యంత్రాంగం..?

వివరాలు 2లో






- ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటేగా..?
- పచ్చని సంసారంలో మాయదారి" పెన్షన్ అలజడులు"..?
- భర్తలు సజీవంగానే ఉన్న.. అడ్డు అదుపు దర్జాగా పెన్షన్..?
- నెలనెలా కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా..?
- ప్రభుత్వ పెద్దలకు తెలిసినా గాని అడ్డు చెప్పని వైనం..?
- విడాకులు కాకుండా దొంగ పత్రాలు సృష్టించడం..?

పాలేరు ఏప్రిల్ 30(నినాదం న్యూస్): ఎన్నికల పుణ్యమా అని పలు పార్టీలు అధికారమే పరమావధిగా భావించి ఎన్నికల మేనిఫెస్టోలను తయారుచేసి అమలు చేస్తూ ఉంటాయి. ప్రజా ఆకర్షణ పథకాల ద్వారా ఓట్లను పొంది సీట్లు గెలిచి ప్రజాస్వామ్య బద్ధంగాఅధికారం చలాయిస్తూ దర్జాగా అనుభవిస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలలో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అవుతున్న సంబంధిత అధికారులు మాత్రం ఎందుకొచ్చిన గోల అంటూ కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వ పెద్దలకు తెలిసినప్పటికీ యధావిధిగా కొనసాగుతున్నది. తెలంగాణ వ్యాప్తంగా ఒంటరి మహిళలు పథకాన్ని ప్రవేశపెట్టి వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ప్రస్తుత ప్రభుత్వం 2016 రూపాయలను ఎటువంటి ఆధారం లేని నిరుపేదలైన ఒంటరి మహిళలకు అందించాలనే సంకల్పంతో అమలు జరుపుతూ ఉన్నది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అర్హతలు లేని వారికి సైతం ప్రతినెలా ఫంక్షన్ను అందజేస్తున్నట్లు అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి.

వివరాలు 2లో

## అధ్యక్షుడు లిక్కి కృష్ణారెడ్డిను పరామర్శించిన ఎమ్మెల్యే సబిత



**మహేశ్వరం, ఏప్రిల్ 30 ( నినాదం న్యూస్)** మహేశ్వరం నియోజక వర్గం బాలాపూర్ మండలం నంది హిల్స్ ఆవరణలో మధుర నగర్ కాలనీ అధ్యక్షులు లిక్కి కృష్ణారెడ్డి మంగళవారం అయనా ఇంటికి వెళ్లిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బాగోగులు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ధైర్యంగా ఉండాలని మీకు మేము ఎల్లవేళల నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు సూచనల మేరకు విశ్రాంతి తీసుకొని త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కవిత రామ్ రెడ్డి, స్వప్న వెంకట్ రెడ్డి, నాయకులు పార్టీ శ్రేణులు, జనరల్ సెక్రెటరీ ఆదిత్య శర్మ, స్థానిక నాయకులు రాజేశ్వర్ రెడ్డి, గిరి ప్రసాద్ రావు, తిరుపతయ్య ముచ్చర్ల, చందర్ నాయక్, గార్లపాటి మల్లారెడ్డి, వెంకటేష్, రాజేందర్ రావు, కల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏ. తిరుపతయ్య, వెంకట్ రెడ్డి మల్లారెడ్డి, సైదులు, రాహుల్ శర్మ, శ్రీశైలం, కృష్ణ, బీచు నాయక్, వట్టికోట శ్రీనివాస్, వెంకట్ రామ్ రెడ్డి పెద్దలు కార్యకర్తలు స్నేహితులు బంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి భీమదేవరపల్లి వైస్ ఎంపీపీ

## కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతుంది. టిఆర్ఎస్ నాయకుడు భీమదేవరపల్లి వైస్ ఎంపీపీ మాడుగుల ఎర్రా మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని ముల్కనూరులో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించాడు. వారితోపాటు బీఎస్పీ హుస్నాబాద్ నియోజవర్గ ఉపాధ్యక్షులు నడిగోటి నరేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

# అపహాస్యం పాలుఅవుతున్న"ఒంటరి" మహిళా పెన్షన్...?

- ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటేగా..?
- పచ్చని సంసారంలో మాయదారి" పెన్షన్ అలజడులు"..?
- భర్తలు సజీవంగానే ఉన్న.. అడ్డు అదుపు దర్జాగా పెన్షన్..?
- నెలనెలా కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా..?
- ప్రభుత్వ పెద్దలకు తెలిసినా గాని అడ్డు చెప్పని వైనం..?
- విడాకులు కాకుండా దొంగ పత్రాలు సృష్టించడం..?



**పాలేరు ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** ఎన్నికల పుణ్యమా అని పలు పార్టీలు అధికారమే పరమావధిగా భావించి ఎన్నికల మేనిఫెస్టోలను తయారుచేసి అమలు చేస్తూ ఉంటాయి. ప్రజా ఆకర్షణ పథకాల ద్వారా ఓట్లను పొంది సీట్లు గెలిచి ప్రజాస్వామ్య బద్ధంగాఅధికారం చలాయిస్తూ దర్జాగా అనుభవిస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలలో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అవు తున్న సంబంధిత అధికారులు మాత్రం ఎందుకొచ్చిన గోల అంటూ కాలం వెల్లదీస్తు న్నారు. ప్రభుత్వ పెద్దలకు తెలిసినప్పటికీ యధావిధిగా కొనసాగుతున్నది. తెలంగాణ వ్యాప్తంగా ఒంటరి మహిళలు పథకాన్ని ప్రవేశపెట్టి వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ప్రస్తుత ప్రభుత్వం 2016 రూపా యలను ఎటువంటి ఆధారం లేని నిరుపేదలైన ఒంటరి మహిళలకు అందించాలనే సంకల్పం తో అమలు జరుపుతూ ఉన్నది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అర్హతలు లేని వారికి సైతం ప్రతినెలా ఫంక్షన్ను అందజేస్తు న్నట్లు అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నా యి. కొందరు ఒంటరి మహిళ పెన్షన్ పొందే వారి భర్తలు ఉండి కూడా జిల్లావ్యాప్తంగా ఒంటరి మహిళ పెన్షన్ పొందుతున్నట్లు తెలుస్తోంది.


**లిఒంటరి మహిళ పథకం పొందేందుకు ప్రభుత్వం నిబంధనలు ఇవే:**

ఒంటరి మహిళ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ప్రభుత్వం కొన్ని నిబంధనలను విధించింది. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ఒంటరి మహిళ సంవత్సరానికి ?150,000 వార్షిక ఆదాయాన్ని కలిగి ఉండాలి పట్టణ ప్రాంతాలు అయితే రెండు లక్షల రూపాయల ఆదాయం కలిగి ఉండాలని గల్ఫ్ దేశాలలో భర్త ఉండి ఏదైనా దేశంలో జైల్లో ఉన్నవారు. గ్రామీణ ప్రాంతాలలో వివాహం కానీ 30 సంవత్సరాలు లోపు మహిళలు పట్టణ ప్రాంతాల్లో 35 సంవత్సరాలు పైబడిన మహిళలు ఒంటరి మహిళ పథకానికి అర్హులు. భర్త నుండి విడిపోయిన మహిళలు ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేనప్పటికీ స్థానిక తహసీల్దార్ ధ్రువీకరణ ద్వారా నిర్ధారించవచ్చు కానీ పెన్షన్లు పొందే లబ్ధిదారులకు ఇటువంటి ధృవీకరణ పత్రాలు లేకుండానే జిల్లావ్యాప్తంగా వేలాది మంది ఒంటరి మహిళ పెన్షన్ను నెలనెలా పొందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ద్వారా పెన్షన్ తీసుకునే మహిళలు అనర్హులైనప్పటికీ అక్కడక్కడ కూడా దర్జాగా పెన్షన్ పథకాన్ని ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక వేళ శాశ్వత ఉద్యోగం లేదా ప్రైవేటు ఉద్యోగం సంపాదించుకున్న మహిళ ఒంటరి మహిళ పెన్షన్ రద్దు చేయాల్సి ఉండగా కొన్ని కొన్ని చోట్ల జరగటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆత్మహత్య చేసుకున్న భర్తలు ప్రమాదాలలో మరణించిన రైతులు చేనేత కార్మికులు కుటుంబాలకు చెందిన ఒంటరి మహిళలకు వెసులుబాటు కల్పించినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నెల నెల పెన్షన్లు పొందుతున్నట్లు దీంతో ప్రభుత్వ ఖజానాపై కోట్లాది రూపాయల భారం అవుతుందనే ఆరోపణలు సైతం ఉన్నాయి. రేషన్ కార్డ్ ఆధార్ కార్డులో భర్తలకు సంబంధించిన వివరాలు ఉన్నా గాని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు అడ్డు చెప్పకపోగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా రాజకీయ జోక్యం అవినీతి కి అలవాటు పడిన బ్రోకర్లు దళారులు ప్రమేయంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. పెన్షన్ పథకం ఎంక్వయిరీలు జరిగేటప్పుడు కట్టుకున్న భర్తకు విడాకులు చేశారని రాకపోకలు లేవని వైరవీకారులతో తప్పుడు నివేదికలు తయారు చేయించి లబ్ధిదారులుగా జిల్లా వ్యాప్తంగా నమోదు చేపించారని ఆరోపణలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన తమ అనుచరులకు లబ్ధి చేకూర్చాలని ఆరోపణలు ఉన్నాయి. భర్తలు సజీవంగా ఉన్నప్పటికీ సంబంధం లేదన్నట్లుగా మాయదారి పెన్షన్ కోసం అడ్డదారులు తొక్కుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేలాది మంది అనార్హులు పెన్షన్ పొందుతున్నట్లు అధికారులు తెలిసినప్ప టికీ పట్టించుకోవటం లేదని ఆరోపణలు గత ప్రభుత్వ హయాము నుండి జరుగుతున్న తంతేనని పలువురు విమర్శిస్తున్నారు. కాగా కొంతమంది పెన్షన్లు పొందే కుటుంబాలు యధావిధిగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెల వృధా అవుతున్న ప్రజాధనాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని అర్హులైన ఎటువంటి ఆసరా లేని ఒంటరి మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మండే ఎండలకు పశుపక్షాదులు ఆగం మాగం..!

- భూగర్భ జలాలు - అడుగంటటంతో అల్లాడుతున్న జంతువులు పక్షులు పశువులు...!
- గతంలో నిర్మించిన నీటి తొట్లు ఏమైపోయే నో...?
- ఎన్నికల రందితప్ప- పట్టించుకునేది పట్టించుకునే నాధుడే కరువాయనే..?
- నీటి సౌకర్యం కల్పిస్తే కూడా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారుతుందా...?
- అల్లాడుతున్న మూగజీవాలు..? పట్టించుకోని అధికార యంత్రాంగం..?

**పాలేరు ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** ఉమ్మడి రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో కూడా ఒక్కొక్క చోట ఏడు సంవత్సరాలు తొమ్మిది సంవత్సరాలు కరువు భారతదేశాన్ని కబలించింది. ఆ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో పశువులు పక్షులు జంతువులు నీటి అవసరాల కోసం గ్రామాలలో అడవులు మరియు చేలల్లో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోవటం వాగులు వంకలు ఏర్లు రిజర్వాయర్లు అడుగంటిపోయిన నేపథ్యంలో మూగజీవాలు నీళ్ల కోసం పడరాన్ని పాట్లు పడుతూ అక్కడక్కడ మృత్యువాత పడుతున్నాయి. గతంలో మాదిరిగా నీటి ట్యాంకులు (తోట్లు) ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. విపరీతమైన ఎండలకు తోడు జంతువులకు పక్షులకు జీవనాధారమైన నీరు దొరకక తీవ్ర అవస్థలు పడుతూ ప్రమాదకరమైన జంతువులు గ్రామాలలో నీటి కోసం మ కాంచేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి కోసం ప్రమాదకరమైన జంతువులు గ్రామాల్లోకి రావడం వల్ల పలు జిల్లాలలో ప్రాణ నష్టం జరుగుతుందని పలువురు రైతులు ప్రజలు అంటున్నారు. తీవ్రనీటి ఎద్దడి వలన అరుదుగా కనిపించే పిచ్చుకలు గద్దలు కాకులు కొంగలు లాంటివి భవిష్యత్ తరాలలో పుస్తకాలలో చదువుకోవడమే



ఉంటుందని ప్రత్యక్షంగా చూడలేమని పలువురు జంతు ప్రేమికులు అంటున్నారు. కొన్ని కొన్ని గ్రామాలలో ప్రజలను చూసి భయపడే జంతువులు సైతం నీటి దాహానికి గ్రామాపై పంజా విసురుతూ దాహం తీర్చుకుంటున్నట్లు తెలుస్తోంది.

లిఎన్నికలపై "రందితప్ప"-పట్టించుకునే నాధుడే కరువయ్యారు..?

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల నేపథ్యంలో ప్రచార హంగామా తో క్షణం తీరిక లేకుండా అధికారమే పరమావధిగా పావులు కదుపుతూ ప్రచారాలు చేస్తున్నారు. నీటి ఎద్దడి వలన అల్లాడుతున్న మూగజీవాలపై కనికరం చూపించడం లేదని గ్రామస్థాయిలో అడిగితే ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నామని ఎన్నికల కోడ్ ఆటంకంగా మారిందని కొందరు అధికారులు తెలపడం కొస మెరుపు. ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ మూగజీవాలపై లేకపోవటం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా ప్రభుత్వం యంత్రాంగం మేలుకోని నీటి తొట్లను చేలల్లో అడవుల్లో గ్రామాలలో నిర్మాణం చేసి వెంటనే నీటి సౌకర్యాన్ని అందించి మూగజీవాలను కాపాడాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# జోరు పెంచిన కాంగ్రెస్ ప్రచారం





- **వెలిచాలతో ప్రచారంలో మంత్రి పొన్నం**
- **ముల్కనూర్ అక్కన్నపేట హుస్నాబాద్ లలో రోడ్ షో**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నామినేషన్ల స్క్రూటీని ఉపసంహరణ పలు దశలు ముగియడంతో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మంత్రి పోన్నం ప్రభాకర్ తో కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అక్కన్నపేట హుస్నాబాద్ లో రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ తను ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని తన కావాల్సినంత సంపద ఉందని అన్నారు. తన తండ్రి కోరిక మేరకే రాజకీయాల్లోకి వచ్చానని



ఆశీర్వదిస్తే సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ తదితర హామీలు అమలు చేసిందని ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్లకే పోటీ అని టిఆర్ఎస్ అసలు తమకు పోటీ ఏ కాదని అన్నారు. బిజెపి నాయకులు దేవుని పేరు చెప్పి పోట్లు అడుగుతున్నారని, దేవుడి మీద భక్తి గుండెలో ఉండాలి కానీ దేవుడు పేరు చెప్పి ఓట్లు అడగడం సరైన పద్ధతి కాదని, గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి ఎంపీగా ఉన్నారు. చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలని బిజెపి ఉద్దేశించి అన్నారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే తాళి పుస్తెలు కూడా తీసుకుంటుందని అనడం సిగ్గుచేటు అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వ మరింత ఉత్సాహంగా పనిచేస్తుందని బిజెపి పార్టీ దుష్ప్రచారం తిప్పి కొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# చెరుకు రైతులకు అండగ నిలబడతాము

- **చక్కర రేటు పెంచితే చెరుకు రేటు పెంచుతాం**
- **ప్రభుత్వాలు కూడా ప్రోత్సాకాలు అందించాలి..**
- **ఎన్ని నష్టాలు వచ్చినా ఫ్యాక్టరీని శ్రమ కోర్చి నడిపిస్తున్నాం**
- **మధుకాన్ ఈడి నామా కృష్ణయ్య వెల్లడి.**



**పాలేరు ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** ఉమ్మడి రాష్ట్రంలో గతంలో 49 షుగర్ ఫ్యాక్టరీలు నడిచేవని 2023 నాటికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 12 గత ఏడాది వరకు కార్యకలాపాలు కొనసాగించగా ప్రస్తుతం 11 మాత్రమే నడుస్తున్నాయని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ఈడి నామా కృష్ణయ్య అన్నారు. మండల పరిధిలోని రాజేశ్వపు రం మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ లో మంగళవారంజరిగిన విలేకరుల సమావేశంలో నామ కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి సరైన ప్రోత్సాహం సహకారాలు అందించినప్పటికీ రైతు కుటుంబం నుండి వచ్చిన ఎంపీ నామా నాగేశ్వరరావు , యాజమాన్యం రైతుల ప్రయోజనాల కోసం ఎన్ని ఆటంకాలు అవరోధాలు ఎదురైనప్పటికీ రైతుల ప్రయోజనం శ్రేయస్సు దృష్ట్యా వ్యవహరిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం షుగర్ రేటును పెంచకపోవడంతో అనేక ఒడి దొడుకులను ఎదుర్కోవాల్సి వచ్చింది అని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సకాలు అందించి సహకరిస్తే షుగర్ ఫ్యాక్టరీని మరింత అభివృద్ధి చేయవచ్చు అని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇదే సహకారాన్ని రైతు సోదరులు అందించి షుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మధుకాన్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య క్రేన్ మేనేజర్ అప్పారావు హెచ్ ఆర్ మేనేజర్ నరేష్ తదితరులతోపాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ పై బిజెపి జెండా ఎగరవేస్తాం

## కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో గెలిచి మల్కాజ్గిరి పార్లమెంటుపై బిజెపి జెండా ఎగరవేస్తామని కార్పొరేటర్ రావుల శేషగిరి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కార్పొరేటర్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి గాజుల రామార%శీ% డివిజన్ చంద్రగిరి నగర్ లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశ ఔన్నత్యం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అనూహ్యమైన అతి భారీ మెజార్టీతో గెలిపించుటకు పార్టీ శ్రేణులు ప్రజలను ఓటర్లను సమాయత్త చేయాలని సూచించారు. బిజెపి



అభ్యర్థి ఈటర్ను గెలిపించుటకు పార్టీ ముఖ్య నేతలు అంతా సమన్వయంతో పనిచేసి గెలుపును సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయినాథ్ నేత, డివిజన్ ముఖ్య నాయకులు అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనతో

# మార్పు మొదలు: లావణ్య కృష్ణ



**అల్వాల్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తో మార్పు మొదలైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు లావణ్య కృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మన్నం పల్లి హనుమంతరావు ఆదేశానుసారం మంగళవారం శ్రీనివాస్ నగర్ కాలనీ, వాసవి నగర్ కాలనీ, అల్వాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే కాంగ్రెస్కు ఓటు వేయడం ద్వారా అభివృద్ధి కి బాటలు వేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం శ్రీనివాస నగర్ కాలనీ. వాసవి నగర్ కాలనీ. గంగపుత్ర కాలనీ. లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చిన విధంగా కేంద్రంలో మార్పు రానుందని ఈనేపథ్యంలో కాంగ్రెస్ సాధారణ్యంలోని ఇండియా కూటమి పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రజల ఆశీర్వాదంతో కేంద్రంలో అధికారం చేపట్టనుందని ఆమె ఆశాభాగం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజసింహారెడ్డి నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, లావణ్య కృష్ణ, సూర్య కిరణ్, మధు, శివ గౌడ్, అశోక్, కామేశ్వరి, నిర్మల, దేవమ్మ వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గట్ల నర్సింగాపూర్ కాంగ్రెస్

# అధ్యక్షుడిగా గూళ్ళ పూర్ణచందర్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల లింగమూర్తి,పొన్నాల మురళి,బొల్లంపల్లి రాజయ్య, చల్లూరి ఐలయ్యల ఆధ్వర్యంలో గ్రామ కమిటీకి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకో వడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా గూళ్ళ పూర్ణచందర్, ఉపాధ్య క్షునిగా సట్ల మధు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అంబాల రాజ్ కుమార్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ నాయకులు తమపై నమ్మకం ఉంచి తమకు బాద్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పాటుపడదామని తమ నియామకానికి సహకరిం చిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి కాంతారావు, సట్ల రాంబాబు గౌడ్, బొంతల రాజు, నగర బోయిన నాగరాజు, మొండెడ్ల గోపాల్, గడల కుమార్, పోలవేణి రాజయ్య, గూళ్ళ మొగిలి, సట్ల చంద్రబాబు, కత్తుల రవి, బొల్లంపల్లి సంజీవ్, సంఘ ఐలయ్య, జనగాం బిక్షపతి, అంగిడి చంద్రబాబు, కొక్కీస భద్రయ్య, కనకం రాజ కొమురయ్య, సుంచు శ్రీనివాస్, మాడుగుల అమర్, మెరుగు కుమారస్వామి, వంగ శ్రీనివాస్, బొల్లంపల్లి రంజిత్, అంబాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చింతనిప్పు.. ఆహ్వానించిన సీఎం



**పెనుబల్లి ఏప్రిల్ 30 (నినాదం న్యూస్ )** బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్యకు రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో రామ సహాయం రఘురాంరెడ్డి గెలుపుకు కృషి చేయాలి అని ఆయన కోరారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ... తనను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తాగు నీరందించే ఫిల్టర్ బెడ్‌ల శుభ్రం ..

**100 మంది కార్మికులతో..**
**మున్సిపల్ కమిషనర్ ఎండి యూసఫ్.**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 30:-(నినాదం న్యూస్)**మిర్యాలగూడ పట్టణానికి రక్షిత తాగు నీరు రంగు మారింది వస్తుందనితరచు ప్రజలు ఆరోపిస్తుండ డంతో వాటర్ ట్యాంక్ తండాలో ఫిల్టర్ బెడ్ ను మంగళవారం మునిసిపల్ కమీషనర్ ఎండి యూసుఫ్ మంగళవారం సందర్శించి యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయించారు. ఫిల్టర్ బెడ్ లో బురద, చెత్త చేదారం పేరుకు పోయింది. ఇంత బురద చెత్త బెడ్లో ఎలా ఉంది ఎందుకు తీయ లేదని కార్మికులను కమీషనర్ ప్రశ్నించగా గత 10 సంవత్సరాలనుండి బురద తీయాలని ఎవరు చెప్పలేదని, తీయలేదని సమాధానం ఇచ్చారని తెలి పారు. సుమారు 100 మంది కార్మికులతో ఫిల్టర్ బెడ్ లోని బురద, చెత్త తొలగించామని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రమాధకరంగా ఉన్న విద్యుత్ ప్యానెల్ బోర్డు మార్చామని తెలిపారు. ప్రతి రోజు రక్షిత తాగు నీరు ప్రజలకు అందించాలని ఎలాంటి ఫిర్యాదులు రాకుండ చూడాలని స్వచ్ఛమైన తాగు నీరందించాలని తాగు నీటి విభాగం అధికారులు, సిబ్బం దిని కోరారు. మిర్యాలగూడ పట్టణానికి రక్షిత మంచి నీరు పెద్దదేవులపల్లి రిజర్వాయర్ నీటిమట్టం తగ్గినందున రంగు మారిన నీరు వస్తున్నదని ఫిల్టర్ బెడ్ జాగ్రత్తగా శుబ్రపర్చి సరఫరా చేయాలని వారిని కోరారు.

### పది ఫలితాల్లో వికసించిన

# లోటస్ పాండ్ విద్యార్థులు

**పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత**

**తక్కువ మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు**

**పాఠశాల చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు**




**జమ్మికుంట, ఏప్రిల్ 30( నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జమ్మి కుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించింది.. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎల్ పల్లవి 10/10 జీపీఏ మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల చైర్మన్,కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు..9.7 ఇద్దరు విద్యార్థులు అభినయ్,సంతోష్, 9.5విన్సిత, 9.3హస్వీత,9.2 అజయ్,9.0 ఇద్దరు విద్యార్థులు భావన, సంధ్యారాణి మార్కులు సాధించారని, పాఠశాలలో మొత్తం 12మంది విద్యార్థులు కాగా 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.. కష్టపడి 100% ఉత్తీర్ణత తీసుకువచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు,పుల్లూరి దయాకర్ రావు, గుజ్జ తిరుపతి రావు, పుల్లూరి ఉదయ్ రావు,టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు..

# క్రైస్తవుల అభివృద్ధికి పాటు పడిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే






**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజిగిరి లోని ఆల్ పాస్టర్‌ల మద్దత్తును కోరిన బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజిగిరి, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సైనిక్ పురి కిన్నర గ్రాండ్ లో మంగళవారం మల్కాజిగిరి ఆల్ పాస్టర్స్ తో సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు గత ప్రభుత్వం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని, క్రైస్తవుల అభివృద్ధికి పాటుపడుతూ అనేక కార్యక్రమాలు చేపట్టారని, పార్లమెంటులో మన సమస్యల పరిష్కారం కొరకు బీఆర్ఎస్ పార్టీ తరపున రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటే సమస్య లు పరిష్కారం అవుతాయని అన్నారు. అదేవిధంగా తన అమ్మ పేరిట అరుంధతి ఆసుపత్రి నెలకొల్పానని ఆసుపత్రి సేవలు అన్ని ఉచితంగా చేస్తున్నామని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి, ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ లియోనార్డ్, మహేష్, సల్మాన్ , ఆనంద్, దినకరన్, అరుణ్, ఆశీర్వాదం, ఆల్ మల్కాజిగిరి పాస్టర్స్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, జేఏసి వెంకన్న, రాము యాదవ్, అనిల్ కిషోర్, ఢిల్లీ పరమేష్, లక్ష్మన్ యాదవ్, నరేందర్ రెడ్డి, అమీనుద్దీన్, చిన్నా యాదవ్, భాగ్యనందరావు, ప్రభాకర్ గౌడ్, నాయకులు, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్ట ప్రకారము న్యాయం జరిగేల చూస్తాం


### జిల్లా న్యాయ అధికార సంస్థ సెక్రెటరీ వెంకటేశ్వర్లు




**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్ ):** మంగళవారం రోజున సఖి సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ అధికార సంస్థ సెక్రెటరీ జిల్లా సంక్షేమ అధికారి సమన్వయంతో సఖి కేంద్రం ద్వారా గృహహింస నిరోధక చట్టం కింద ఫైల్ చేసిన కేసుల యొక్క పురోగతిపై లీగల్ ఎయిట్ గా ప్రభుత్వం ద్వారా అపాయింట్ అయిన అడ్వకేట్స్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో న్యాయం కోసం వచ్చిన మహిళలకు చట్ట ప్రకారము త్వరితగతిన న్యాయం జరిగేలాగా మద్యంతర ఉత్తర్వులు కింద మధ్యంతర భృతి కోసం జీవనభృతి అత్తగారింట్లో నివసించడం ,పిల్లలను అప్పగించడం, పిల్లలు మరియు తనకు కావలసిన నెలవారి ఖర్చులు మెయింటెనెన్స్ బాధిత మహిళలు కోరుకుంటున్న విధంగా వాళ్లకి న్యాయం అందించడానికి లీగల్ ఎయిడ్ గా అపాయింట్ అయిన వ్యక్తులు సింపతితో కాకుండా ఎం పతి తో పనిచేయాలని మాట్లాడడం జరిగింది అలాగే ఉచిత న్యాయం కోసం వచ్చిన బాధిత మహిళల దగ్గర నుండి ఎలాంటి డబ్బులు అడగరాదని తీసుకోరాదని జిల్లా న్యాయ అధికార సంస్థ సెక్రెటరీ వెంకటేశ్వర్లు డివి యాక్ట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సరస్వతి జిల్లా సంక్షేమ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దామెర లక్ష్మి ,లీగల్ కౌన్సిలర్ సంధ్యారాణి, డివి యాక్ట్ సోషల్ కౌన్సిలర్ పద్మావతి మరియు అడ్వకేట్ పాల్గొనడం జరిగింది.

# పోలింగ్ సిబ్బందికి మే 2 నుంచి శిక్షణ తరగతులు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** నల్గొండ పార్లమెం టు నియోజకవర్గం లో ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, ఇతర పోలింగ్ సిబ్బందికి మే 2 నుంచి 4 తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేయడంతో పాటు, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు వారిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ ఉత్తర్వులను మే ఒకటి నాటికి సంబంధిత అధికారులు పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండో విడత శిక్షణ కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు మధ్యాహ్నం రెండు గంటలకు రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు వారికి విధులు కేటాయించిన అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు .ఎన్నికల విధులకు నియమించబడిన పివో ,ఏపీవో, ఇతర పోలింగ్ సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈఓ లు ఎన్నికల విధులకు నియమించబడిన సిబ్బందికి ఉత్తర్వులను అందజేసే ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగు లకు ఎంఈఓ ద్వారా, ఇతర ఉద్యోగులకు ఎంపీడీవో ద్వారా అందజేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు వారి పరిధిలో పనిచేసే మండల, డివిజన్ స్థాయి అధికారులకు ఎన్ని కల విధులకు నియమించబడిన ఉద్యోగులకు తక్షణమే ఉత్తర్వులు జారీ చేసి శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. మే 2 ,3 తేదీలలో పి ఓ, ఏపీఓ లకు ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం రెండు గంటలకు శిక్షణ తరగతులు ఉంటాయని ,4 వ తేదీ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ఇతర పోలింగ్ సిబ్బం దికి శిక్షణ తరగతులు ఉంటాయని, ఆమె తెలిపారు.ట్రైనింగ్ కు సంబంధిం చిన పూర్తి వివరాలు ,శిక్షణ ఇచ్చే స్థలం, తేదీ, ఇతర వివరాలు ఉత్తర్వుల కాపీలో సంబంధిత ఉద్యోగులకు వ్యక్తిగతంగా పంపించినట్లు కలెక్టర్ తెలిపారు .

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



**వెల్గటూర్,ఏప్రిల్30(నినాదం న్యూస్):**వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మెరుగు మురళి తండ్రి చిలుకలయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు.సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి,నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు లు మాజీ సర్పంచ్ తండ్రి చిలుకలయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆపద కాలంలో వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరారు.కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు మాజీ సర్పంచ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# విధుల్లో అలసత్వం వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**మంచిర్యాల టౌన్ ఏప్రిల్ 30 (నినాదం న్యూస్ ):**
మంచిర్యాల పట్టణం నిత్యం జనాభాతో రద్దీ వాహనాలతో కనిపిస్తుంది. వాహనాల రద్దీని అదుపు చేయవలసిన ట్రాఫిక్ పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు ప్రధాన రద్దీ పట్టణంలోని ప్రాంతాలు ఐబి చౌరస్తా, మార్కెట్ రోడ్డు ఏరియా, బెల్లంపల్లి చౌరస్తా, అట్లాగే లక్ష్మీ టాకీస్ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్ము, ముకారాం చౌరస్తా,ఓవర్ బ్రిడ్జి, రోడ్డు మార్గాలు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వస్తు వెళ్తుంటాయి పెద్ద వాహనాలు లారీలు ఎన్ హెచ్ 63 ప్రాంగణం లక్ష్మి టాకీస్ నుండి బైపాస్ మార్గంలో వెళ్లాలి, కానీ కొంతమంది డ్రైవర్స్ వారి ఇష్టానుసారంగా వాహనాలు నడిపిస్తున్నారు. డ్రైవర్లు అక్రమ




మార్గంలో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలు అదుపు చేయడంలో విఫలమవుతున్నారు. రోడ్డు ప్రమాదాలను జరగడానికి ట్రాఫిక్ రద్దీ వలన పోలీసులు కంట్రోల్ చేయకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కొంతమంది యువకులు ద్విచక్ర వాహనాలను సైరెన్లతో మోగిస్తూ వాహనాలను సక్రమంగా నడపడం లేదు ఓవర్ స్పీడ్ తో వాహనాలను నడిపిస్తూ వింతచేష్టలు చేస్తూ కేకలు పెడుతూ సామాన్య ప్రజలను నడకదారుల వెళ్ళే వాకర్స్ ను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు, వీరి వాహనాల వలన సరైన మార్గంలో వాహనాల నడిపే వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి, తల్లిదండ్రులు సైతం పిల్లలకు అవసరం లేకున్నా ద్విచక్ర వాహనాలు కొనిస్తూ కొన్ని నిర్లక్ష్యపు ప్రమాదాలకు కారణం అవుతున్నారు, కొంతమంది యువతకు లైసెన్సులు ఉండడం లేదు అలాంటి వారిపై ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు మానసిక వైద్యుల సహకారం తీసుకొని ఇష్ట రీతిలో వాహనాలు నడిపే వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇప్పించి సమాజంలోని విలువలను సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు ప్రధాన కూడలిలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అలాగే నిర్లక్ష్యపు వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహానికి ప్రభుత్వ ప్రణాళికలు సిద్ధం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(నినాదం న్యూస్):**
రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రవంత్ రెడ్డి అనేక ప్రణాళికలు రచిస్తున్నారని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంచిర్యాలలోని వైశ్యభవన్ లో హాజీపూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ,సేంద్రీయ ఆహార ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేం సాగర్ రావు,గడ్డం వివేక్ లతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు సేంద్రీయ వ్యవసాయానికి చేయూత ఇవ్వడం వల్ల రైతులకు పెట్టుబడి ,ప్రజలకు ఎరువు రహిత ఆహార ఉత్పత్తులు అంది ఆరోగ్యానికి రక్షణ ఇస్తుందని అన్నారు.ఇప్పటికే ముఖ్య మంత్రి ఆర్గానిక్ వ్యవసాయం ఎలా చేయాలని,అదేవిధంగా రైతులకు



ప్రభుత్వ సహకారం ఎలా అందించాలనే కోణంలో మంత్రులు, అధికారులతో సమాలోచనలు చేశారని తెలిపారు.ముఖ్యమంత్రి తో సేంద్రీయ వ్యవసాయ రైతులతో సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు కోరిక మేరకు మంచిర్యాలలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు.మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి,చెన్నూర్,మంచిర్యాల నియోజకవర్గాల్లో పండ్లు,కూరగాయలు పండించే రైతులు,చేపలు, పాడి, రైతులకు అందుబాటులో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే భూసేకరణ చేయాలని అధికారులను పురమాయిస్తామని అన్నారు.మంచిర్యాలలో చేనేత దారులకు సౌకర్యంగా ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.అనంతరం మంచిర్యాల ఎమ్మెల్యే మాట్లాడుతు మంచిర్యాలలో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం,ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేయాలనే వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు రైతుల సంక్షేమం కోసమే శ్రమిస్తుందన్నారు.రైతులు మూడు దశల్లో పంట మార్పిడి పంటలు వేయాలని సూచించారు.మొదటి దశలో వరి,రెండవ దశలో పప్పు దినుసులు,మూడవ పంటగా కూరగాయలు పండించుకోవాలని కోరారు. పంట మార్పిడి విధానం వల్లనే రైతులకు ఆర్ధిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఇతర జిల్లాలు,రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకునే విధానానికి రైతులు స్వస్తి పలకాలని సూచించారు.స్థానిక వనరులు,ఉత్పత్తులు,ఆదాయం ఇక్కడి వారే అనుభవించాలని ఆకాక్షించారు. ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులు స్వీకరించడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు.విద్యాధికులు వ్యవసాయ రంగం వైపు మక్కువ చూపాలని ఎమ్మెల్యే వివేక్ పిలుపునిచ్చారు.ఆర్గానిక్ వ్యవసాయ రైతులకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలని గొనె శ్యామ్ సుందర్ రావ్ విజ్ఞప్తి చేశారు.

# వేసవి కాలంలో ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(నినాదం న్యూస్):**
గ్రామాలలో,పట్టణాలలోని ప్రజలు ఈ వేసవి కాలంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవడం ఎంతో మేలు అని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి అన్నారు.ప్రజలు తమ ఊర్లలో బస్తీలలో కొత్తవారి కదలికలపై పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని,వేసవి కాలంలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు.పగలు,రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ముమ్మరం చేస్తున్నామని, మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ప్రజలు కూడా తగిన



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారని,ఇదే అదనుగా దొంగలు తమ చేతివాటం ప్రదర్శిస్తారని సూచించారు. వేసవిలో విహార యాత్రలు, తీర్థ యాత్రలు,ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఊళ్లకు వెళ్ళేవారు ఇంటిని గమనించమని ఇరుగు, పొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి వెళ్లాలని తెలిపారు.మందమర్రి సర్కిల్ పరిధిలో నేను సైతం,కమ్యూనిటీ అనే వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలు,దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసామని,సిసి కెమెరాల ద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించడం జరిగిందని తెలిపారు.ప్రజలు తమ కాలనీలు,ఇళ్ల,పరిసరాలు,షాపింగ్ మాళ్లలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని,బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించకూడదని,ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉండే వైపు పడుకోవడం అంత మంచిది కాదు అని ఆయన సూచించారు.దొంగలు పగటి వేళల్లో కాలనీలలో చిరు వ్యాపారుల్లా,సేల్స్ రిప్రజెంటేటివ్‌ల్లా, అడ్రెస్ కోసం వెతుకుతున్న వారిలా పర్యటిస్తు రెక్కీ నిర్వహిస్తారని, అనుమానాస్పద వ్యక్తులుంటే స్థానిక పెట్రోలింగ్ పోలీసులకు,పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వృద్ధులు,మహిళలు,చిన్నారులు రాత్రి వేళ ఒంటరిగా ఉండకుండా జాగ్రత్త పడాలని కోరారు.అపరిచిత వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని,ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరాతీయడం, వారి ఫోన్ నెంబర్లును, వివరాలను సేకరించడం ద్వారా చోరీలు జరిగే అవకాశాలను నివారించవచ్చని తెలిపారు.

## ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 నినాదం న్యూస్:**
బెల్లంపల్లి పట్టణానికి చెందిన క్రీడాకారుడు దాసరి డానియల్ ఆల్ ఇండియా యూనివర్సిటీల సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు.ఇటీవల హన్మకొండ లోని కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్ లో సాఫ్ట్ బాల్



ఎంపిక పోటీల్లో ఆయన ఎంపికయ్యాడని కోచ్ వెంకటేష్ తెలిపారు.మే13 నుండి18వరకు బెంగుళూరులో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీల పోటిల్లో అతను పాల్గొననున్నాడు.తల్లిదండ్రులు,కోచ్ ఉప్పలేటి వెంకటేష్ ప్రోత్సాహం వల్లనే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కు ఎంపికయ్యానని అతను ఆనందం వ్యక్తం చేశాడు.బెల్లంపల్లి పట్టణం నుండి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనందుకు పట్టణం ప్రజలు,ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నారాయణ స్కూల్ విజయభేరి

**మంచిర్యాల టౌన్ ఏప్రిల్ 30 ( నినాదం న్యూస్ )** నారాయణ విజయందుంది.మంచిర్యాల పట్టణంలో వంద శాతం రిజల్ట్ తో విజయందుందిబి మోగించింది విద్యా సంస్థ, మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితలలో స్కూల్ లో ఉన్న 30 మంది విద్యార్థులకు గాను 7మంది 10జిపిఏ, 9జిపిఏ పై గా 13 మంది సాధించారాని కరీంనగర్ జోన్ ఏజీఎం అన్నం చైతన్య రావు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ను, అందుకు దోహధపడ్డ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, హై స్కూల్ డీన్ వెంకటస్వామి, ఏ ఓ సంతోష్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.....

## కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(నినాదం న్యూస్):**
కార్మిక లోకం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని టిఎన్టియుసి నాయకులు పిలుపునిచ్చారు.ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవం138వ మేడే వారోత్సవాలను పురస్కరించుకొని పలు బొగ్గు గనులపై టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో నాయకులు గూడ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా మారుస్తు కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు పూనుకుందని అన్నారు.8గంటలకు బదులుగా12గంటలు పని చేసే విధానాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ బహులజాతి సంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తుందని అన్నారు.అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు.అంతేకాకుండా దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతు ప్రజల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తు,సమజీవుల మధ్య ఐక్యతపై దాడి చేస్తుందన్నారు.అందుకే కార్మిక లోకం విభజన విధానాలను తిప్పికొట్టి,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సి ఎల్ యు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మణి రాం సింగ్,గద్దల నారాయణ,ఎండి హసన్,మల్లయ్య,తిరుపతి,చంద్రమౌళి,నవీన్ కుమార్ పాండే,ఖాసీం,పంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(నినాదం న్యూస్):**
10వ తరగతి ఫలితాల్లో మంచి ర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి 2023-24 పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబ ర్చారు.పాఠశాలలోని ఇరువురు విద్యార్థులు జిపిఎ లో 10/10సాధించి టాపర్స్ గా నిలిచారు.10/10జిపిఎ సాధించిన వారిలో బోడకుంట దీపిక, గొర్ల స్ఫూర్తి లు ఉన్నారు.అదేవిధంగా 9.0నుండి 9.7 జిపిఎ 29మంది విద్యార్థులు సాదించారు.పది ఫలితా లలో కృష్ణవేణి విద్యార్థులు 98.46 శాతం ఉత్తీర్ణత సాదించారు.ఉత్తిర్ణతకు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రు లకు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులను పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్,ప్రిన్సిపాల్ రాజా రమేష్ లు ప్రత్యేకంగా అభినందిం చారు.అదేవిధంగా స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు.10జిపిఎ లో ముగ్గురు విద్యార్థులు విజయ దుందుభి మోగించారనీ ప్రిన్సిపాల్ జిన్సీకురి యన్, కరస్పాండెంట్ జేక్ తెలిపారు. 10జిపిఏ సాధించిన వారిలో ప్రథమ్ పాండే,చింత శ్రీహిత,జాగటి ప్రియ లు ఉన్నారని,వారిని మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ రాహుల్,మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి లు స్వయంగా పాఠశా లకు వెళ్ళి అభినందించారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-పదవ తరగతి ఫలితాల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రభంజనం**

**-విద్యార్థులను అభినందించిన చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్**




**సుల్తానాబాద్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):**
కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించా లని ఐపీఎస్ చైర్మన్ మాటేటిసంజీవ్ కుమార్ వి ద్యార్థులకు సూచించారు.ఈమేరకు సుల్తానా బాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పా ఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ప దవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృ ష్టించారు.రికార్డు స్థాయిలో ఫలితాలను సాధి స్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది ఎస్ఎస్సీ ఫలితాలలో తమ సత్తాచా టారు. పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యా ర్థులు డి.శ్రీజ,బి.అభిరామ్, కె.సాయి అవినాష్,పి.విశ్వతేజ,పి.భావన,బి.శ్రీని ధి10 జిపిఏసాధించగా,3 విద్యార్థులు ఎం.సాయి విష్ణు,సాయిమహర్షి,పి. చందు9.8 జిపిఏపాయింట్లు సాధించా రు.4 వి ద్యార్థులు వి.అమూల్య,బి.శేషి కుమార్.సి హె చ్.శ్రావ్య,సిహెచ్. మనస్విని 9.7 జిపిఏ సాధించ గా 9.5నలుగురు,9జిపిఏపైన30 మంది విద్యా ర్థులు సాధించారు.అత్యుత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సం జీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినం దించారు. రానున్న రోజులలో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారువిద్యా ర్థులకు సూచించారు.తమపిల్లలుఅత్యుత్తమ ఫ లితాలు సాధించడంపట్ల తల్లిదండ్రులు పాఠ శాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

# పార్లమెంట్ ఎన్నికలకు చురుకుగా ఏర్పాట్లు



**రామగిరి ఏప్రిల్ 30 నినాదం న్యూస్:**
మే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు గాను మంథని అసెంబ్లీ పరిధిలో ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని మంథని నియోజక వర్గ ఏఆర్ఓ మంథని ఆర్డిఓ హనుమా నాయక్ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని మండల కేంద్రంతో పాటు జూలపల్లి గుండారం గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమాన్ నాయక్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు బరిలో 42 మంది పోటీ పడుతున్నారని తెలిపారు . ఇందులో మూడు ఓటింగ్ ప్యాడ్ లను పెట్టడం జరుగుతుందని అన్నారు. మంత్రి నియోజక వర్గంలోని 10 మండలాల్లో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో విద్యుత్తు తాగునీరు టెంట్లు మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి గాను సంబంధిత తహసిల్దార్లు మరియు గ్రామ కార్యదర్శిలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే బిఎల్ఓ లకు మే నెల రెండు మూడు తేదీల్లో సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సీనియర్ సిటి జన్ మరియు వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ కొరకు 38మంది దరఖాస్తులు చేసుకున్నారని వారికి వారి వారి ఇంటి వద్దనే ఓటింగ్ వేయించడం జరుగుతుందని అన్నారు అలాగే పోస్టల్ బ్యాలెట్ కొరకు ఉద్యోగులు 1500 మంది దరఖాస్తు చేసుకున్నారని వారు ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు ఆడియో కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని అన్నారు. మావోయిస్టు ప్రాంతాల్లో ఐదు మండలాల్లో 45 పోలింగ్ సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు మంథని నియోజకవర్గంలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి నియోజక వర్గంలో మొత్తం రెండు లక్షల 40 వేల ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కమాన్ పూర్ లో పోలింగ్ స్లీప్ లను ఆర్డిఓ హనుమానాయక అందజేశారు. నిర్భయంగా ఓటును వినియోగించుకో వాలని కోరారు. ఆయన వెంట కమాన్ పూర్ తహసిల్దార్ ఆరిపోద్దిన్ డిప్యూటీ తహసిల్దార్ సుధాటి కోటేశ్వరరావు సమ్మానిలు ఉన్నారు.

# దేశాభివృద్ధి కేంద్రంలో కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(నినాదం న్యూస్):**
దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే సాధ్యమవుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.అందుకే పెద్దపెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని మంగళవారం వేమనపల్లి మండలం నీల్వాయి,గొర్లపెల్లి కొత్త కాలనీ,వేమనపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను,గ్రామ ప్రజలను బెల్లంపల్లి ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతు పదేళ్ళు అధికారంలో ఉన్న కేంద్రంలోని బిజెపి,రాష్ట్రం బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400రూపాయలు పెంచుతుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని ఆయన అన్నారు.ఇందిరమ్మ రాజ్యం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలని అభ్యర్థించారు.తాను మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఉపాధి హామీ పథకం తీసుకొచ్చానని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,పలువురు ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## 20వ స్థానంలో మంచిర్యాల జిల్లా...

**-జిల్లాలో బాలికలదే పైచేయి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లాలో 4వేల 748మంది బాలురు,4వేల 535 మంది బాలికలతో కలిపి మొత్తం 9వేల 283 మంది10వ తరగతి పరీక్షలు రాశారు.తుది ఫలితాల్లో 4వేల 338 బాలురు,4వేల 241బాలికలు మొత్తం 8వేల 579 మంది పాసయ్యారు.బాలుర ఉత్తీర్ణత 91.36శాతం కాగా,బాలికల ఉత్తీర్ణత శాతం 93.52శాతంగా ఉంది.మొత్తంగా 92.42శాతంతో రాష్ట్ర వ్యాప్తంగా మంచిర్యాల జిల్లా 20వ స్థానంలో నిలిచింది.

## నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం

**తీరనున్న మంథని నీటి కష్టాలు**

**మంథని ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):**



మంథని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రధానంగా వినిపిస్తున్న ఏకైక సమస్య మంచినీటి కొరత దీన్ని అధిగవించాలనే లక్ష్యంతో నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి ప్రభుత్వం నుండి ఆమోదం పొందాయని మంథని మున్సిపల్ చైర్మన్ పేంట్రి రమ సురేష్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలన చేసి అనంతరం భూసార పరీక్ష కోసం మట్టిని సేకరించడం జరిగిందని తెలిపారు.వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పోచమ్మ వాడలోని స్థలాన్ని పరిశిలిచమని అతి తొందర్లోనే వాటర్ ట్యాంక్ నిర్మాణాలను చేపట్టి మంథని ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తమ పదవి కాలంలోనే పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. సుమారు 8 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు,22 కిలోమీటర్ల పైప్ లైన్ వ్యవస్థతో భారీ స్థాయిలో ట్యాంకు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు మున్సిపల్ పాలకవర్గం పక్షాన చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వికే రవి ,కుర్ర లింగయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారం కోసం అబద్దాల హామీలిస్తుండ్లు

-కాంగ్రెస్‌ను ఒక్కసారి నమ్మి మోసపోయినం
-పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆలోచన చేయాలే
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్
-అధికారం కోసం ఎన్ని అబద్దాల హామీలైన ప్రకటించేందుకు కాంగ్రెస్సోళ్లు సిద్ధంగా ఉంటారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



రామగిరి ఏప్రిల్ 30 నినాదం న్యూస్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంగళవారం రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు నేటి పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయారని, నీళ్లు ,,కరెంటు లేక ఆగమయ్యారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు, అమలుకు సాధ్యం కాని పథకాలను నమ్మి ఓటు వేస్తే ఆగమైపోక తప్పదన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. ప్రజలు గొప్పగా ఆలోచన చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, నాయకులు మేదరవేణి కుమార్ యాదవ్, కాపురవేనా భాస్కర్, పుల్లెల కిరణ్, ఆసం తిరుపతి, రొడ్డ శ్రీనివాస్, దామెరా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టెస్ట్ క్రికెట్లో సెకండ్ ఇన్నింగ్స్ లాంటిదే

-పదవి విరమణ అనంతరం జీవితం గురించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నిర్వచనం



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30( నినాదం న్యూస్):
పదవీ విరమణ అంతర జీవితం టెస్ట్ క్రికెట్లో రెండో ఇన్నింగ్స్ లాంటిదని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పదవీ విరమణ పొందిన కలెక్టరేట్ హెచ్ విభాగం సూపరింటెండెంట్ వంగల మోహన్ రెడ్డి సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ ముజామిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పాల్గొన్నారు. అలాగే పెద్దపల్లి పురపాలకసంఘం కార్యాలయంలో నిర్వహించిన పారిశుధ్య సిబ్బంది కల్వల సాయిలు, ఎలక్ట్రీషియన్ సిహెచ్. రామచంద్రం పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో, ఎన్నికలలో, విపత్తుల సమయాల్లో రెవెన్యూ శాఖ ముందు ఉండి పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. టెస్ట్ క్రికెట్ లో బాగా రాణించిన వారే నాణ్యమైన ప్లేయర్లుగా శాశ్వతంగా నిలిచిపోతారన్నారు.టెస్ట్ క్రికెట్ లో సెకండ్ ఇన్నింగ్స్ ఉన్నట్లే మన జీవితంలో రిటైర్మెంట్ తర్వాత మరో ఇన్నింగ్స్ ఉంటుందన్నారు. వంగల మోహన్ రెడ్డి రిటైర్మెంట్ అనంతర సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా విజయవంతం కావాలని అన్నారు. మోహన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు , తహసిల్దార్ లు, సిబ్బంది, పాల్గొన్నారు. పెద్దపెల్లి పురపాలక సిబ్బంది పదవి విరమణ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు మనమంతా ఉద్యోగాలలో చేరామన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చిన్న,పెద్ద అంటూ తేడా ఏమీ ఉండదని, ప్రతి ఒక్కరం ప్రభుత్వం అప్పగించిన విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశాభివృద్ధి

వెల్గటూర్,ఏప్రిల్30(నినాదంన్యూస్): బిజెపి పార్టీ,మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి సాధ్యమని మండల బీజేపీ నేతలు అన్నారు. మంగళవారం వెలగటూర్ మండల కేంద్రంలో బిజెపి శ్రేణులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.బిజెపి అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా ప్రభుత్వం మరోమారు విజయకేతనం ఎగురవేస్తుందని, మోడీ ప్రభుత్వం తోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని అన్నారు.అవకాశ వాదులు,వలస వాదుల బూటకపు మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపతి జనార్ధన్, జీవన్ రావు,సిరిపురం తిరుపతి, బండ మీది రమేష్, అంకం సతీష్,తదితరులు పాల్గొన్నారు.



## కస్తూరిబాలో 100% ఉత్తీర్ణత

-కమాన్ పూర్ 92 శాతం ఉత్తీర్ణత



రామగిరి ఏప్రిల్ 30 నినాదం న్యూస్:
రామగిరి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీ బి.వి 100% ఉత్తీర్ణత సాధించారు. అలాగే కమాన్ పూర్ మండలంలో ని మూడు జిల్లా పరిషత్ పాఠశాలలో 92.74 శాతం పదో తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. కమాన్ పూర్ జూలపల్లి రొంపి కుంట జిల్లా పరిషత్ పాఠశాలల నుండి మొత్తం 124 మంది పరీక్షకు హాజరు కాగా ఇందులో 115 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా పరిషత్ కమాన్ పూర్ పాఠశాలలో 64 మంది విద్యార్థులకు గాను 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు అలాగే జూలపల్లి పాఠశాలలో 19 మంది విద్యార్థులకు గాను 17 మంది ఉత్తీర్ణులయ్యారు అలాగే రొంపికుంట పాఠశాలలో 41 మంది విద్యార్థులకు 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే రొంపి కుంట పాఠశాలలో ఏ అక్షయ9.8 బూర్ల శృతి 9.8 కుంద సాత్విక 9.7 జిపిఎల్ సాధించగా కమాన్ పూర్ పాఠశాల కు చెందిన ఎం వైష్ణవి 9.7 సాహితీ 9.5 జిపిఎల్ సాధించగా జూలపల్లి పాఠశాలకు చెందిన సాధుల అక్షయ 9.5 పోల్ దాసరి శ్రీ హా సని 9.2 జిపిఎల్ సాధించినారు. 73 మంది బాలురకు గాను 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు 54 ఉత్తీర్ణత సాధించారు. అలాగే సెంటినరీ కాలనీలోని కస్తూరిబా విద్యాలయంలో 40 మంది విద్యార్థులకు కాను 40 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణులయ్యారు అందులో 10. %+జూ% ఒకరు 9.8 9.7 జిపిఏ ఇద్దరు నైన్ జిపి అండ్ బిలో 10 జీబీ 20 మంది విద్యార్థులు సాధించారు.శీలం అక్షయ 10 జీపీఏ జి రమ్య 9.8 జి తనుశ్రీ 9.8 సాధించారు. 100% ఉత్తీర్ణత రావడంతో పలువురు విద్యార్థినులను అభినందించారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం ఉత్తీర్ణత

-జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -30( నినాదం న్యూస్) :
పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 10వ తరగతి పరీక్షలు రాసిన 129 మంది విద్యార్థులలో 128 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఒక విద్యార్థి మాత్రమే ఫెయిల్ కావడం జరిగిందని, 99 శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషిచేసిన ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బందికి తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తి చేయాలి

- పెద్దపెల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -30( నినాదం న్యూస్ ):
పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన బ్యాలెట్ పత్రాలు ముద్రిస్తున్న ప్రింటింగ్ ప్రెస్ ను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, హోం ఓటింగ్ వినియోగించుకుంటున్న ఓటర్లు, ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకున్న అత్యవసర సేవల సిబ్బంది కోసం అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించి వెంటనే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సహాయ రిటర్నింగ్ అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల పేర్లలోని అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పత్రంలో అభ్యర్థుల క్రమ సంఖ్య నిర్ణయించామని అన్నారు.

# గులాబీ జెండా ఎంపీలు గెలిస్తేనే తెలంగాణ అభివృద్ధి



**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్ )** పార్లమెంటులో గులాబీ జెండా ఎంపీలు గెలిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అవుతుందని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు..నేడు మంగళవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలోఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ 10యేండ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ మొత్తం పచ్చగా ఉండే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతకరెంటు లేదు సాగునీరు తాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు వ్యవసాయం కుంటూ పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.. 2023 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించారని ఎంపీగా వినోద్ కుమార్ ని గెలిపిస్తే అద్భుతంగా అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం నీళ్లతో నిండుకుండలా ఉండేవని.. మూడు నెలల కాంగ్రెస్ పాలనలో కష్టాలు మొదలయ్యాయని.. కెసిఆర్ లేని లోటు స్పష్టంగా కనబడుతుందని అన్నారు.. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్.. బిజెపిలకు ఓట్లు వేసే పరిస్థితి లేదని అన్నారు.. ఇప్పటికే తాను ఎమ్మెల్యే గా ఉన్నానని ఎంపీగా వినోద్ కుమార్ గెలిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.వినోద్ కుమార్ మాట్లాడుతూ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి కి పట్టం కట్టాలని అన్నారు..గత 2014 నుంచి 2019 వరకు కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తెచ్చి అభివృద్ధి చేశానని అన్నారు..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక చాలా అభివృద్ధి చేయడం జరిగిందని కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు పూర్వపు పాత జిల్లాలను కలుపుకుని రాష్ట్రంలో 33 జిల్లాలు ఏర్పాటు చేశారని అన్నారు..రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఎకరాకు 10000ల పెట్టుబడి ఇవ్వడం జరిగిందని అన్నారు .రైతులు అవస్థలు పడొద్దని రైతుబంధు పథకానికి రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు.రైతుకు పెట్టుబడి ఇచ్చే ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు...కేసీఆర్ సర్కారు మాత్రమే ఇచ్చిందని అన్నారు..రైతులకు నార్లు పోసేప్పుడు ఇవ్వాల్సిన రైతుబంధు వరి కోతల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంద..రైతుభీమా కూడా ఇవ్వడం లేదు..నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు, చెరువులు ఎండినాయని..కాంగ్రెస్ అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందని అన్నారు..5గురు ఎంపీలు గెలిచి 2004లో పార్లమెంట్ లో కొట్లాడటం జరిగిందని గుర్తు చేశారు..ఆంధ్రాలో చంద్రబాబు, తెలంగాణ లో రేవంత్ రెడ్డి కలిసి మళ్లీ తెలంగాణ ను ఆంధ్రలో కలిపే కుట్ర చేస్తారని అన్నారు..నదుల అనుసంధానం పేరుతో కేంద్రం కుట్ర రాజకీయాలు చేస్తున్నారని..బండి సంజయ్ ఎప్పుడైనా తెలంగాణ కోసం ఒక్క మాట మాట్లాడలేదు.బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు..బడి తేలేదని అన్నారు .కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గము పరిదీలో జాతీయ రహదారులు తెచ్చానని అన్నారు..బండి సంజయ్ ఒక్క నవోదయ విద్యాలయం తీసుకురాలేదని పార్లమెంట్ లో ఏనాడు బండి మాట్లాడలేదని అన్నారు..నలుగురు బీజేపీ ఎంపీలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు గెలిచి ఒక్క సారి కూడా నవోదయ పాఠశాల కోసం ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు..బండి సంజయ్ ఒక్క సారి కూడా ప్రధాని, కేంద్ర మంత్రుల దగ్గరకు పోలేదు..సమస్యలు చెప్పలేదని అన్నారు..కరీంనగర్ లో ?50కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం కడుతున్నామని కొండగట్టు ఆలయానికి 334 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పగించడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమంలోకరీంనగర్ మండల అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి.ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య.. సర్పంచ్ బోగొండ లక్ష్మి ఐలయ్య..పాక్స్ చైర్మన్ తోట తిరుపతి వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, నాయకులు జువ్వాడి రాజేశ్వరరావు సుంకిశాల సంపత్ రావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో వచ్చిన మార్పు కేంద్రంలో రావాలి

**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**




జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన జన జాతర సభకు సుమారు 60 వేల పైచిలుకు ప్రజలు రావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట లో నిర్వహించిన జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై ఆగస్టు 15 లోపల రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఎలా మార్చారో కేంద్రంలో కూడా బిజెపి ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆయన కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతి ఓటు కీలకమే అని ఆయన అన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా జనసంద్రంగా మారిన కాలేయ గ్రౌండ్ ను చూస్తే సంతోషంగా ఉందని మీ అభిమానంతో పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా ఇద్దామని హుజరాబాద్ నియోజకవర్గం నుండి లక్ష కోట్ల మెజార్టీని అందించి మన సత్తా ఏంటో చూపాలని ఆయన అన్నారు. దేవుడి పేరు చెప్పుకొని తిరిగే బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఇల్లంతకుంట రాముల వారి కళ్యాణానికి రాలేదని ఎన్నికలప్పుడే వారికి దేవుడు గుర్తుకు వస్తాడని వారు చెపితేనే మనం దేవుడికి దండం పెట్టుకుంటున్నామా ఒక్కసారి ప్రజల ఆలోచించాలని ప్రణవ్ అన్నారు. ఇన్నేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇల్లంతకుంట ఆలయాన్ని అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచిన వెంటనే ఇల్లంతకుంట దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిని ఈ వేదిక ద్వారా అడుగుతున్న బిజిగిరి షరీఫ్ మసీద్ జమ్మికుంట లోని చర్చిలను ఇల్లంతకుంట దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 48 గంటలలోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణా సౌకర్యాన్ని కల్పించామని ప్రణవ్ అన్నారు. మీరందరూ కూడా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి మన ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.

# మహిళా కాంగ్రెస్ నేతలతో సీఎం రేవంత్



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట డిగ్రీ కాలేజీ మైదానంలో ఏర్పాటుచేసిన జన జాతర కాంగ్రెస్ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు వేముల పుష్పలత, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు పూదరి రేణుక, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్నకోటి , కౌన్సిలర్ పిట్టల శ్వేత, మండల మాజీ అధ్యక్షురాళ్లు లంక దాసరి లావణ్య , కోడేం రజిత మర్యాదపూర్వకంగా సాదర స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# కమీషనరేట్ వ్యాప్తంగా పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం

### వీడ్కోలు పలికిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ




**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కమీషనరేట్ లో సబ్ ఇన్స్పెక్టర్స్ గా మొహమ్మద్ ఆరిఫుద్దీన్ 42 సంవత్సరాలు, హెడ్ కానిస్టేబుల్ గా సారంగధర 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి నేటితో పదవికాలం ముగియడంతో మంగళవారం నాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యకరం నిర్వహించారు. ఈ సందర్బంగా కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు డీసీపీ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి వెల్ఫేర్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాహితీ సదస్సుపై దాడి అనాగరికం



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :**
హన్మకొండలో ఈనెల 28 న సెక్యులర్ రైటర్స్ ఫోరం (లౌకిక రచయితల వేదిక) ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సదస్సుపై ఏబీవీపీ అనే విద్యార్థి సంఘం దాడి చేసి సభను అడ్డుకుంటూ బ్యానర్లను చింపివే యటం, మహిళా రచయితులనూ, ఇతరులనూ దుర్భాషలాడటం, వ్యక్తులపై భౌతిక దాడుల కు పాల్పడటం అనాగరికమైన, అప్రజాస్వామికమైన, ఉన్మాద చర్య అని, ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సాహితీ సమావేశం 'సాహిత్యంలో లౌకిక విలువలు' అనే అంశంపై నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారానికీ, రాజకీయాలకీ సంబంధం లేకుండా జరిగిన సాహితీ సభలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుండి అనేక సైద్ధాంతిక సరళిలకు చెందిన ప్రఖ్యాతిగాంచిన సాహితీవేత్తలూ, రచయితలూ పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఎంతో బాధ్యత కలిగిన సాహితీవేత్తలు పాల్గొన్న ఈ సదస్సుపై ఎన్నికల కోడ్ అమలు అంటూ, రామున్ని ధూషిస్తున్నారంటూ ,సంబంధంలేని ఆరోపణలు చేస్తూ భౌతిక దాడికి దిగటం అనాగరికమైన చర్య అని ఆయన అన్నారు. వారి ఆరోపణల్లో నిజమే ఉంటే భౌతికదాడికి దిగకుండా, వారు చట్టాన్ని ఆశ్రయించాల్సి ఉండాల్సింది అన్నారు. మతోన్మాద ప్రేరేపిత విద్యార్థులు వారి రాజకీయ నాయకుల ఆదేశాలతో చేసిన ఈ మూక దాడి ఆధునిక సభ్య సమాజానికి సిగ్గు చేటు అని విమర్శించారు. భౌతిక దాడికి గురైన సాహితీవేత్తలతో ప్రభుత్వ ప్రతినిధులు మాట్లాడి వారిలో ఆత్మ విశ్వాసం నింపాలనీ, రాష్ట్రంలో ఇటు వంటి మూక దాడులు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్య సంస్కృతిని కాపాడాలనీ ,రాష్ట్ర ప్రభుత్వాన్ని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తుందన్నారు.